**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.28-07-2026న మంగళవారం సాయంత్రం గం.04-00 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము**

***

1/16- విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 15వ డివిజన్ (పాత 14వ డివిజన్) రామలింగేశ్వర నగర్‌లో క్రొత్త STP ఎదురుగా మంచినీటి రిజర్వాయర్ మరియు పైప్‌లైన్ నిర్మాణ పనికి రూ.400.00 లక్షలతో అంచనాలు తయారు చేయబడినవి. సదరు పనికి 15వ ఫైనాన్స్ గ్రాంట్ (1st & 2nd Installment) నిధుల ద్వారా పరిపాలనా ఆమోదం లభించిన అనంతరం, e-Procurement ద్వారా టెండర్ ప్రక్రియ నిర్వహించి, శ్రీ శ్రీ విఘ్నేశ్వర కన్‌స్ట్రక్షన్స్, రిజిస్టర్డ్ కాంట్రాక్టర్‌కు ఫైల్ నెం. RCE-3/117141/2021, తేది:26.04.2022 ద్వారా వర్క్ ఆర్డర్ జారీ చేయబడినది. తదనంతరం సదరు కాంట్రాక్టు ఏజెన్సీతో తేది:09.06.2022న ఒప్పందం (Agreement) కుదిరినది.

సదరు పనికి మొదట 12% GSTతో అంచనాలు తయారు చేయగా, మొత్తం అంచనా వ్యయం రూ.400.00 లక్షలుగా (15వ ఆర్థిక సంఘం నిధులు) నిర్ణయించబడినది. అయితే, ప్రభుత్వం వారు G.O.Ms.No.196, Finance (FMU-WR.I) Department, Dt:23.09.2022 ప్రకారం, తేది:18.07.2022 నుండి చేపట్టే పనులకు GST ను 12% నుండి 18% కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసినారు. అందువలన పై G.O. ప్రకారం పని అమలులో ఉన్న సమయంలో వర్కింగ్ ఎస్టిమేట్ తయారు చేయగా, మొత్తం అంచనా వ్యయం రూ.442.00 లక్షలకు పెరిగినది. ఈ విధంగా ఆమోదించబడిన అంచనా మొత్తంపై రూ.42.00 లక్షలు అదనంగా అవసరమైనవి. సదరు అదనపు మొత్తాన్ని విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు C.R.No.MC/2023-2024/284, తేది:31.07.2023 ద్వారా కౌన్సిల్ వారి ఆమోదం పొందుట జరిగినది.

ఆ తరువాత పని పూర్తయిన అనంతరం తయారు చేసిన తుది అంచనాల ప్రకారం, 18% GST అమలు, G.O.Ms.No.37 ప్రకారం సీనరేజ్ ఛార్జీలు (DMF) పెరుగుదల మరియు 4.95% టెండర్ ఎక్సెస్ కారణంగా మొత్తం అంచనా వ్యయం రూ.447.00 లక్షలకు పెరిగినది. ఇందులో రూ.400.00 లక్షలు 15వ ఆర్థిక సంఘం (15th Finance Commission) గ్రాంట్ కింద మంజూరైన నిధులు కాగా, మిగిలిన రూ.47.00 లక్షలు సాధారణ నిధుల (General Funds) నుండి భరించవలసిన అదనపు వ్యయంగా నిలిచినవి. ఈ అదనపు మొత్తంలో రూ.42.00 లక్షలకు C.R. No.284, తేది:31.07.2023 ద్వారా పరిపాలనా ఆమోదం లభించినది. ఇంకా మిగిలిన Rs.5.00 లక్షలకు అదనపు వ్యయానికి పరిపాలనా ఆమోదం పొందవలసి ఉన్నది. ఈ నేపథ్యంలో, పై బకాయి బిల్లు చెల్లించవలసిందిగా కోరుతూ కాంట్రాక్టర్ సంస్థ గౌరవ హైకోర్టును ఆశ్రయించి CC No.3462/2025 in W.P.No.21930/2025 దాఖలు చేసినది.

ఇదిలా ఉండగా, Lr.Roc.No.2106494/2021/ADP-B3, Dt.02.07.2026 ద్వారా 2020-21 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ క్రింద C&DMA, ఆంధ్రప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (GoAP) వద్ద ఎటువంటి నిధులు అందుబాటులో లేవని విజయవాడ నగరపాలక సంస్థ వారికి తెలియచేస్తూ మరియు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ కింద మంజూరైన ADP మొత్తాన్ని మించి పనులపై అయ్యే అదనపు వ్యయమంతా విజయవాడ నగరపాలక సంస్థ వారు తమ సాధారణ నిధుల నుండి భరించవలసినదిగ తెలియజేశారు.

**పని వివరములు :**

| Sl. No. | Name of Work | Total amount Including Excess Tender Percentage, increased GST, DMF as per GOMS.37 | Original Estimated Cost Sanctioned as per 15th Finance Commission Grants. (Amount in Lakhs) | Already Sanctioned Additional Amount vide C.R.No .284 Dt.31.07.2023. (Amount in Lakhs) | Balance Amount Required (Amount in Lakhs) |
|---|---|---|---|---|---|
| 1 | Construction of 1500 kl ELSR at ramalingeswara nagar opp new STP and pumping main and distribution pipe line in 15 division work division-III | 447.00 | 400.00 | 42.00 | 5.00 |

కావున ఉన్నతాధికారుల సూచనల మేరకు 15వ డివిజను (పాత 14వ డివిజను) రామలింగేశ్వర నగర్ నందు 1500 KL సామర్ధ్యము గల మంచినీటి రిజర్వాయర్ నిర్మించుటకు గల పనిలో GST 12% నుండి 18% పెంచుట మరియు టెండర్ ఎక్సెస్ 4.95% వలన, మరియు G.O.Ms.No.37 సీనరేజి ఛార్జిస్ (DMF) అధికం అగుట వలన కావలసిన మిగిలిన మొత్తము రూ.5.00 లక్షల అదనపు వ్యయమును Commissioner & Director of Municipal Administration, Andhra Pradesh వారి ఆదేశముల ప్రకారము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc EE3-117141/2021)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, NTR జిల్లా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, : కమీషనరు గారి టేబుల్ నకు,
,, : నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె. ప్రభుదాసు, బి.ఏ.,
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా వారికి.

**<u>ఆర్ సి. ఎమ్2-103325/2021, తేది: 28-07-2026</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.28-07-2026 సాయంత్రం గం.04-00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,
(సంతకం) 28/7/26
సెక్రటరీ i/c.,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంట్ లకు.

" : కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది.28-07-2026న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము</u>**

| | |
|---|---|
| 1 / 16 | ఆమోదించడమైనది. |

సం./- డా. జి. లక్ష్మీశ,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు కలెక్టర్, NTR జిల్లా.

//నకలు//

(సంతకం) 28/7/26
సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.